సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 17 జూన్ 2024 పేజీలు 8

## చెరువులను, కుంటలను
# కాపాడాలి

**ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన కొలన్ హన్మంత్ రెడ్డి వినతి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులు కుంటలు గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిని కబ్జాదారుల నుంచి కాపాడి భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి విన్నవించారు. ఆదివారం ఈ మేరకు ఆయన నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రిని కలిసి నియోజకవర్గంలో కబ్జాకు గురైన, గురవుతున్న చెరువులు కుంటల నివేదికను ఆయనకు అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు చెరువులు రూపు కోల్పోయి కబ్జాకు గురయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్
# ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మొత్తం 45,153 మంది అభ్యర్థులు-99 పరీక్ష కేంద్రాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో యు.పి.ఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 99 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా పి.జి. కళాశాలలో ఏర్పాటు చేసిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రంను జిల్లా కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షకు సంబంధించిన వివరాలు, సౌకర్యాల ఏర్పాట్ల గురించి అధికారులనుంచి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. మిగతా 3లో

# బక్రీద్ పేరుతో విచ్చలవిడిగా గోవధ

- పట్టించుకోని పోలీసులు
- ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర పాలకులు
- మెదక్ పట్టణంలో బాధితులను రిమాండ్ చేసి, దోషులను రక్షిస్తున్న యంత్రాంగం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మెదక్ పట్టణంలో దోషులను వదిలేసి బాధితులను రిమాండ్ చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు. గోరక్ష విషయంలో పోలీసుల పక్షపాతి ధోరణి ఏ మాత్రం సరికాదు. గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాల్సిన అధికారులే గోహంతకులను ప్రేమిస్తుంటే న్యాయం ఒప్పుకోదు. గోవులను కాపాడేందుకు వెళ్లిన గో ప్రేమికులపై ముస్లిం మూకలు కత్తులు, పదునైన ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్యాయత్నం చేసినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. హిందువుల పరమ పవిత్రమైన గోవులను రక్షించేందుకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ శాంతియుతంగా అనేక పద్ధతులతో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తూనే ఉన్నది. ఈ విషయంలో ఈనెల మూడవ తేదీన ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు తెలిపారు. ఆ తరువాత ఈనెల 7వ తేదీన ఇందిరాపార్క్ దగ్గర ధర్నా కూడా చేశామన్నారు. గోరక్షణ విషయంలో కఠినమైన చట్టాలు అమలు చేసి గోవులను కాపాడాలని డిమాండ్ చేసినట్లు వివరించారు. కానీ పోలీసులు అవేవీ ఖాతరు చేయడం లేదనీ, ప్రభుత్వం పట్టించుకోనే లేదనీ, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రధాని వస్తున్నట్లు ఆరోపించారు. పట్టుకున్న గోవులను కూడా వదిలేసి వధించేందుకు వీలుగా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా మదర్సాలు, మసీదులు, సమస్యాత్మక ప్రాంతాలలో గోవులను మేకలను కట్టేసిన తీరుగా ఇళ్ళ ముందు కట్టేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ పోలీసులు వాటి గురించి మిగతా 3లో

## ఉచిత మధుమేహ నియంత్రణ క్యాంపు

# భారతీయ యోగ సంస్థాన్ ఆద్వర్యంలో శిబిరం






హైదరాబాద్: జూన్ 12 నుండి 16 వరకు ( 5 రోజులు ) జి హెచ్ ఎం సి, 7 వ ఫేజ్ పార్క్, కే పి హెచ్ బి . నందు నిర్వహించబడింది.ముగింపు సందర్భముగా మధుమేహం వయస్సుతో సంబంధం లేకుండా అనేక మందికి వస్తూఉన్నది,అందునా తెలుగు రాష్ట్రాలలో అధికంగా దానిబారిన పడుతున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. మధుమేహం అనేది డిసీజ్ కాదు, మెట బాలిక్‌డిజార్డర్( జీవక్రియలలో లోపం).దానిని జబ్బు అని భావించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.యోగాని ప్రతిరోజూ చేస్తూ,ఆహార ంలో మరియు దినచర్యలో మార్పులు చేసుకొని మనస్సుని ప్రశాంతగా ఉంచుకుంటే సుగరు నియంత్రణలో ఉండి తద్వారా జీవితాన్ని ఆనందంగా హాయిగా ఆస్వాదించవచ్చునని తెలంగాణ స్టేట్ వెస్ట్ అద్యక్షులు శ్రీయదుకృష్ణ గారు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షులు శ్రీసాంబశివరావు,జోనల్ అధ్యక్షులు శ్రీరమేష్ బాబు ,అంజిబాబు, సెంటర్ ఇంచార్జెస్ శ్రీమతి శిరీష,శశి దేవి గారలు పాల్గొన్నారు.

## భారత దేశంలో విజయవంతంగా ముగిసిన ఇంటర్నేషనల్ మెజరర్స్ క్లినిక్






ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ (ఈ. ఎమ్ ఈ. ఎస్. ఏ.) భారతదేశంలో మొదటి అంతర్జాతీయ కొలతల (ఐ. ఎమ్ ) క్లినిక్ని 2024 జూన్ 15 నుండి జూన్ 16 వరకు విజయవంతంగా పూర్తి చేసినట్లు సగర్వంగా ప్రకటిస్తున్నందుకు ఆనందంగా ఉందంటూ . లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ, వి. ఎస్. ఎమ్., కమాండెంట్ నేతృత్వంలో జరిగిన ఈ మైలురాయి ఈవెంట్ ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ కల్నల్ కమాండెంట్ క్రోప్స్, యొక్క ఈ. ఎమ్. ఈ., కమాండర్ ఈ. యే. ఈ.,, సెయిలింగ్ అసోసియేషన్ భారతదేశ సెయిలింగ్ కమ్యూనిటీకి ఒక పెద్ద ముందడుగును సూచిస్తుందని అన్నారు. వరల్డ్ సెయిలింగ్ నుండి 8 నెలల సమగ్ర ఆమోద ప్రక్రియ తర్వాత,ఐ. ఎమ్., క్లినిక్ గ్రేట్ బ్రిటన్ నుండి అంతర్జాతీయ ప్రతినిధి మిస్టర్ ఇవాన్తో సహా 18 మంది అంకితభావంతో పాల్గొనేవారిని ఒకచోట చేర్చింది. వరల్డ్ సెయిలింగ్ ద్వారా వివరించబడిన చీఫ్ ఇన్స్ట్రక్టర్ మిస్టర్ డియాజ్ నిపుణుల మార్గదర్శ కత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది, శిక్షణ అత్యున్నత ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడి ఉందని నిర్ధారిస్తుంది. ఈ క్లినిక్ని హోస్ట్ చేయడం ఐ. ఎమ్. ఐ., ఎస్ ఏ.,కి భారతదేశానికి ఒక స్మారక విజయం అందించడం జరిగిందన్నారు. ఇది అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం, సెయిలింగ్లో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంలో మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది ఆచరణాత్మక మరియు సైద్ధాంతిక శిక్షణపై దృష్టి సారించి, అంతర్జాతీయ కొలతల యొక్క కఠినమైన ప్రమాణాలు మరియు అంచనాలకు పాల్గొనేవారు పరిచయం చేయబడ్డారు. సెయిలింగ్ కొలతలలో ఖచ్చితత్వం అంతర్జాతీయ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ముఖ్య బోధకుడు మిస్టర్ డియాజ్, పాల్గొనేవారి ఉత్సాహాన్ని మరియు అంకితభావాన్ని మెచ్చుకున్నారు. ఈ క్లినిక్ యొక్క విజయం పాల్గొనేవారి కృషి మరియు అంకితభావానికి మరియు మిస్టర్ డియాజ్ అందించిన అసాధారణమైన మార్గదర్శకత్వానికి నిదర్శనం. ఈ ఈవెంట్ మా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా నిర్వహించబడ్డాయన్నారు.

# చంద్రమౌనేష్ యాదిలో...సినీసంగీత విభావరి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డు గ్రహీత డా.రవిమన్యు వ్యవస్థాపకులు సుస్వర సుగుణకళాభారతి-రవిమన్యు ఆర్ట్స్ ఆధ్వర్యంలో చంద్రమౌనేష్ (రవిమన్యు కుమారుడు)యాదిలో సినీసంగీత విభావరి జరిగింది. గాయనీ గాయకులు అతిథులు చంద్రమౌనేష్‌కు ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. చంద్రమౌనేష్ భౌతికంగా లేకున్నా తన మనసులో ఎల్లప్పుడు ఉంటాడని నాన్న ప్రేమను చాటాడు రవిమన్యు. వర్ధంతిని జయంతిగా జరుపుకుంటూ ఇది రెండోసంవత్సరమని ఆయన ఆర్ద్రంగా తెలిపారు. జీ.చేతనలాస్య, చైత్ర, లోహిత, సుచరిత,ఆర్య, వినీల-సౌభాగ్యలక్ష్మి, లక్ష్మీగోపాల్, రవిమన్యులు పాటలను ఆలపించారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ,దైవజ్ఞశర్మ, మల్లెపూల వెంకటరమణ,యాంకర్ గాంధీ,నిశిజారమణి పాల్గొన్నారు.



# ఇప్పీ తాజా ప్రచారం ఇప్పీ

## టాస్ ' ని ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్



హైదరాబాద్: సన్ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్స్టాగ్రామ్లో తమ తాజా ప్రచారం ' ఇప్పీ టాస్' గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్‌పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్స్టంట్ నూడిల్‌పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు -రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారంతో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు.జస్ప్రీత్ బుమ్రాసూర్య కుమార్ యాదవ్ తమ ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్స్లో ది టాస్ గురించి పంచుకున్న పోస్ట్ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

## బీజేఎంసీలో పాఠశాలల అభివృద్ధికి చొరవ

### మేయర్, డిప్యూటీ మేయర్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవతో పని చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పాఠశాలలను అభివృద్ధి చేస్తామని వివరించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, యూనిఫాంలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, భూపాల్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్, రాజిరెడ్డి, టింకురెడ్డి, సంగారెడ్డి, ఖాజా, సందీప్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నోముల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ నవనీత, ఉపాధ్యాయులు బాలు నాయక్, ఐలయ్య, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే

★ ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న సిబ్బంది ★ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మంచాల గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ పథకం నీళ్లు వస్తున్నాయా లేదా అనేది సర్వే చేస్తున్నట్లు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి సమయానికి నీళ్లు వస్తున్నాయా లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్

# ప్రిలిమినరీ పరీక్ష

**మొదటి పేజీ తరువాయి :** అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులంతా టి.జి.పి.ఎస్.సీ రూపొందించిన నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. గుర్తింపు కార్డు లేకుండా ఏవరిని కూడా పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళకుండా చూడాలని పోలీసులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు నిరంతరం పర్యవేక్షింఏందుకు పరీక్ష కేంద్రాల్లో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేశామని, హైదరాబాద్ జిల్లాలో 45,153 మంది అభ్యర్థులు 99 పరీక్ష కేంద్రాల్లో ప్రిలిమినరీ పరీక్ష రాయడం జరిగిందన్నారు. జూన్,16 ఆదివారం ఉదయం 9.30 గంటలనుంచి ఉదయం 11.30 గంటలవరకు నిర్వహించిన పేపర్-1 పరీక్షకు 25,875 (57.31శాతం) మంది హాజరుకాగా,వాటిలో 19,278 మంది గైర్హాజారు అయ్యారన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 4.30 గంటలవరకు నిర్వహించిన పేపర్-2 పరీక్షకు 25,661 (56.83శాతం)మంది హాజరు అయ్యారని,ఈ పరీక్షలో 19,492 మంది గైర్హాజారు అయినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ఉదయం జిల్లా కలెక్టర్ నిజాం కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌నుంచి పోలీసు సిబ్బంది బందోబస్తుతో ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన మెటీరియల్‌ను పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్ జిల్లాలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా యు.పి.ఎస్.సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా,సజావుగా జరిగిందని ఆయన చెప్పారు.

## బక్రీద్ పేరుతో విచ్చలవిడిగా గోవధ

**మొదటి పేజీ తరువాయి :** ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇకనైనా ఈరోజు స్పందించి ఎక్కడైతే సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయో అక్కడ పోలీసులు చొరవ తీసుకొని ఆవులను విడిపించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందనీ అన్నారు. ముఖ్యంగా మెదక్ నగరంలో ఎవరైతే కత్తులతో స్వైరవిహారం చేసి గో ప్రేమికులపై హత్యాయత్నం చేశారో వాళ్ళను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు, రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్ చేశారు. మెదక్ సంఘటన విషయమై తెలంగాణ డిజిపి రవి గుప్త గారితో మాట్లాడితే.. ఐజి రంగనాథ్ చూస్తున్నారు అని సమాధానం ఇచ్చారు.. రాత్ర నుంచి ఐజి గారికి, మెదక్ ఎస్పీ గారికి ఎన్నిసార్లు ఫోన్లు చేసినా రెస్పాండ్ కావడం లేదు. విధి నిర్వహణలో రెస్పాండ్ కాకపోవడం బాధ్యత రహిత్యమే అనే విషయం స్పష్టం చేసుకోవాలి. సమస్యాత్మక, సున్నితమైన అంశాల విషయంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఫోన్ చేస్తున్నప్పటికీ ఏమాత్రం రెస్పాండ్ కాకపోవడం ఉద్దేశపూర్వకంగా హిందువులను అణిచివేసేందుకు చేస్తున్న ప్రక్రియ గానే భావించాల్సి వస్తుందని విశ్వహిందూ పరిషత్ నేతలు పేర్కొన్నారు. పోలీసులు ఏర్పాటుచేసిన చెక్ పోస్టులు పేరుకు మాత్రమే ఉన్నాయి, కానీ అక్రమంగా చట్ట విరుద్ధంగా తరలిపోతున్న గోవులను పట్టుకున్న దాఖలాలు లేవు అనే విషయం స్పష్టం చేసుకోవాలనీ ఆవేదన వ్యక్తం చేశారు.




కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో జీనియా హాస్పిటల్ ఈసిఐఎల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు.

## మెదక్‌లో జరిగిన ఘర్షణలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మెదక్‌లో బక్రీద్ పండుగను పురస్కరించుకుని జరిగిన ఘర్షణలో గాయపడి నగరంలోని ఇస్రా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్,పార్టీ నేతలతో,కార్పొరేటర్లతోకల్సి పరామర్శించి, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు.

## 'సాహితీ సకలం! అందించిన ప్రసన్నకుమారి!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ గడ్డపై ప్రభవించిన సాహితీప్రసన్నం కేవీఎన్ఎల్ ప్రసన్నకుమారి.సాహితీసకలం పుస్తకాన్ని ప్రసన్న వెలువరించారు. వివిధ సాహిత్యప్రక్రియలతో ఈ పుస్తకం వచ్చింది.ప్రభుత్వ పాఠ్యాంశాలకు అభ్యాస పుస్తకాలను 1998లో ఈ రచయిత్రి వెలువరించారు.వ్యాసాలు, అనువాదాలు,యాత్రాచరిత్ర, కథ,కవిత, పాట,నాటిక, ఇంటర్వ్యూ, పుస్తక సమీక్షలు..ఈ 'సకలం'లో ఉన్నాయి.రేపటి అరుణమా..అంటూ కాలాన్ని ఆశాజనకంగా చూపడంలో, చక్కటి కవిత్వాన్ని కవయిత్రి రాసారు(పే9)దోపిడి శక్తులపై నిత్యకవాతు చేయాలని కవయిత్రి మార్గనిర్దేశనం చేస్తుంది(పే11)గ్లోబలైజేషన్ మనిషిని మరమనిషిని చేసిందసని ఆ డ-మగ తేడాలేకుండా పగలురాత్రి తేడా లేకుండా 16గంటల పని. ఆధునిక ప్రైవేటు ఉద్యోగస్వామ్యంపై ఆమె విరుచకుపడ్డారు. స్వీయాత్మక కథ ఓ విశిష్ట రచన ఈ పుస్తకంలో .వ్యాసాలు,సమీక్షలు ఈ పుస్తకానికి శోభను తెచ్చాయి.సాహితీ కృషిని కొనసాగిస్తూ మరిన్ని రచనలు ప్రసన్నకుమారి కలం నుండి రావాలని కోరుకుందాం..!

## 26న 'వసుంధర విజ్ఞాన వికాస మండలి' 31 వ వార్షికోత్సవం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : వసుంధర విజ్ఞాన వికాస మండలి సామాజిక సాంస్కృతిక చైతన్య వేదిక 31వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఈనెల 26న మధ్యాహ్నం గం. 1-5గం.ల వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ వి.సుమలత, కర్కశ్రీధర్‌రెడ్డి, మధుకర్ వైద్యుల(మండలి వ్యవస్థాపకులు, కవి,రచయిత)ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్క ముత్తారెడ్డి స్మారక కవితాపురస్కారాలు, చంద్రమోహన్ స్మారక విద్యాపురస్కారాలు,స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు(ఐటీశాఖామంత్రి,తెలంగాణ) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. మక్కాన్‌సింగ్ ఠాకుర్, ఎమ్మెల్యే జి.వివేక్,మామిడి హరిక్రిష్ణ,ఏనుగు నర్సింహారెడ్డి (అదనపు కలెక్టర్), వేదకుమార్, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, నాళేశ్వరం శంకరంబైసాదేవదాసు, కే.కుమార్,స్వామిరెడ్డి,చదువు వెంకటరెడ్డి, కట్కూరి శంకర్,గుడికందుల భూమయ్య పాల్గొంటున్నారు. ఈమేరకు మధుకర్ వైద్యుల ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్ర స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్ చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి, ఉపాధ్యక్షులు రమేష్ చారి, వీరేశం చారి, సంయుక్త కార్యదర్శి నారాయణ చారి, కోశాధికారి ఆంజనేయులు చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి ఆలయ ప్రధాన వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 - జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయ ంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యం లో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, యేసు, శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, గౌరవాధ్యక్షులు కృష్ణాచారి, నారాయణ చారి, బాబు చారి, ప్రధాన కార్యదర్శి రమేష్ చారి, కోశాధికారి ఆంజనేయులు చారి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవీ నవగ్రహ వార్షికోత్సవ వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : 130 - సుభాష్ నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవీ నవగ్రహ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరవగా వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, తద్వారా మనిషి రెట్టింపు వేగంతో పనిచేయడం వల్ల కార్యసిద్ధి, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు బాలరాజ్ గుప్త, వామన్ గుప్త, చంద్రమౌళి గుప్త, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తాను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.

## ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,నూతనంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఏన్నిక అయిన డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ నియమితులు అయిన సందర్భంగా ఆదివారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంవద్ద రోగుల సహాయకులకు ప్రత్యేకంగా సుమారు 600 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ముజీబ్‌హుస్సేనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ క్యాన్సర్ బారినపడ్డ పేద రోగులకు అన్నదానం సహాయం చేయడం దేవుడు తనకు ఇచ్చిన గొప్ప వరమని,అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని ఆయన చెప్పారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమవంతు విశేష సేవలు అందిస్తున్న కుటుంబ సభ్యులకు,బంధు మిత్రులకు,యూనియన్ కార్యవర్గ సభ్యులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్,వైదిక్,బి. శంకర్,మహ్మద్ వహీద్, ముస్తఫా, శివకుమార్,హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుదివ్వెలు వెలిగిస్తున్న 'ఈటెల సమ్మన్న'కవిత్వం..!



ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్ః పూర్ణచంద్రుడిలా నిండునూరేళ్ళ తన నాన్నపై కవి స్పందిస్తూ మనుగడ కోసం నిరంతరం శ్రమించాలనే నాన్న స్ఫూర్తిని మనకు అందిస్తున్నాడు కవి ఈటెల సమ్మన్న.అనుబంధాల వలలో చిక్కుబడిపోయిన పక్షిలా అమ్మ(అవ్వ) అవ్వ కుటుంబ చక్రంలో మళ్ళీఓ చక్రమవుతుంది..అనుభవిస్తే తప్ప అర్థంకాని జీవన కావ్యమవుతుంది అని అమ్మ కవితలో కవి మనసుపై బలమైన ముద్రవేస్తాడు.మానవత్వాన్ని మించిన దైవత్వం లేదని కవి తేల్చేస్తాడు. చిరుదివ్వెలు వెలిగించడమే జీవిత పరమార్థం అనే సందేశమిస్తాడు ఈ కవి.అనుభూతి శాశ్వతమైతే సత్యం నిత్యమైతే దైవం దర్శనమైతే జీవితం ధన్యమని ప్రకటిస్తాడు కవి(ఇవి 'నాన్న నీకు నూరేళ్ళు' కవితాసంకలనంలోని భావాలు)..సుదీర్ఘ జీవన యాత్రాపథంలో సామాజిక తాత్త్విక కోణాలతో జీవిత పార్శ్వాల్ని స్పృశించి కవిత్వాన్ని రాస్తున్నాడు డా.ఈటెల.అక్షరపద బంధాలకు అందని వైయుక్తికమైన అమూల్యమైన అనుభవం,మహాకావ్యం జీవితమని కవి పేర్కొంటున్నాడు.కుటుంబ అనుబంధాల అల్లిక మానవసంబంధాల పొందికే జీవితమంటాడు ఈటెల.బ్రతుకు గుమ్మానికి వ వేళ్ళాడుతూ భావోద్వేగబంధంగా జీవితాన్ని అభివర్ణించాడు కవి.విశ్వకుటుంబంలో కొలువుదీరిన పాలపుంతల లయ విన్యాసాల్ని కవిత్వంలో పట్టుకున్నాడు. అదరని,బెదరని అధైర్యపడని సాహసికులే చరిత్రనిర్మాతలని కవి తేల్చేస్తాడు.కర్తవ్యాన్ని బాధ్యతల్లిన విస్మరించక ముందుకు సాగసాలనే సందేశం వీరి కవిత్వంలో ఉంది.ఉన్నత ప్రవర్తనతో ఆత్మగౌరవంతో ఆదర్శప్రాయంగా, అర్థవంతంగా బతుకుతూ అనుక్షణం గడపడమే మహాతపస్సుగా సాగించడమే బతుకు కు అర్థమని కవి తీర్మానం చేసారు.(జీవితమంటే–దీర్ఘక వితలో కవి భావనలు).ప్రేమ స్పర్శ కలిగిన అంతరంగాన్ని అమేయమైన అంతర్నేత్రాన్ని అందించిన ప్రభువుకు కవి కృతజ్ఞతలు తెల్పుతున్నాడు.ధార్మిక వికాసానికి దోహపదే మనసును బహుకరించినందుకు శత సహస్ర వందనాలు చెప్పుకుంటున్నాడు. సౌందర్యశోభితమైన ప్రకృతిని నిశితంగా పరిశీలిస్తున్న కొలది ఓ దివ్యసందేశం అంతర్లీనంగా బోధపడుతుందని కవి అంటాడు. సమాజంలో చిద్రమవుతున్న బతుకులను ఉద్ధరించడమే మనిషి కర్తవ్యమని కవి బోధిస్తున్నాడు.ఈ భౌతిక జగత్తులో జీవించడానికి సర్వం సమకూర్చుతూనే ఉంటావు ఎందుకో ప్రభూ! ఈ జీవిపై ఇంతటి అనుగ్రహం!అని కవి ఆర్ద్రంగా ప్రభువుకు తన కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాడు ఓ రుషిలా!రుతువుల్ని నిత్యమూ సరికొత్తగా సింగారించే ప్రభులీల పట్ల కవి విస్మయం చెందుతాడు.పదార్థానికి–శక్తికి, జీవికి–ప్రకృతికి గల మౌలిక సంబంధమే సమగ్రవిజ్ఞానమని అంటాడు కవి.నీవు మనిషి సృష్టించిన రమణీయ రసభరిత కాల్పనిక భావన.యుగాలు గడిచినా కాలదోషం పట్టక ప్రాశస్త్యం తగ్గక తరతరాలుగా ఆ భావనానుభూతి మనుజుని యెదలో చిరస్థాయిగా ఎలా నలిచి ఉంటుందని –కవి విస్మయం చెందుతాడు. దినదిన ప్రవర్ధమానమై, మహోజ్వలమై,మనోజ్ఞమై అలరిస్తూ, ఉత్తేజపరుస్తూ ఎలా ఉంటుందని ఎంతగా ఆలోచించినా ఈ నా మేధకు నీ మార్మిక తత్త్వం అర్థం కాకున్నది ప్రభూ –అని కవి బోల్డంత విస్మయమూ సంబరమూ అవుతాడు. అవును ఇది కదా కవిత్వమంటే!'సత్యదర్శనం' అంటే!!డా.ఈటెల సమ్మన్న కు అభినందనలు చెప్పకుండా ఉండగ లమా!!

## సమాజసేవలో నిశాంత్ మెమోరియల్ ట్రస్టు

### కవిత్వం,సేవా డా.ఈటెల సమ్మన్న రెండు కళ్ళు...!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : నిశాంత్ మెమోరియల్ ట్రస్టు, దికమలాపూర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టులు సమాజసేవలో ముందున్నాయి. కారుప్రమాదంలో అకాల మరణం చెందిన తన కుమారుని (నిశాంత్)మరుపురాని జ్ఞాపకాలతో ఆర్ద్రమై అతని ఆత్మశాంతికి కాంక్షిస్తూ డా.ఈటెల సమ్మన్న అసహాయులకు ఆర్తులకు , వృద్ధులకు చేయూతను అందిస్తున్నారు .సేవాకార్యక్రమాలూ నిశాంత్‌కు నివాళిగా కవి డాక్టర్ ఈటెల సమ్మన్న భావిస్తారు.ప్రతిసంవత్సరం తన స్వగ్రామం ఒకప్పుడు కరీంనగర్ జిల్లా ప్రస్తుత వరంగల్ (అర్బన్)కమలాపూర్ మండలంలోని పాఠశాలల్లో ప్రతిభగల విద్యార్థులకు నగదు పురస్కారాలతో సత్కరించడం,పౌరులు, వయోవృద్ధుల కోసం వివిధ విభాలకు చెందిన ప్రముఖ వైద్యనిపుణులచే వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నారు. స్వచ్ఛందంగా పలువురు ఈ సేవాకార్యక్రమాలకు తమ తోడ్పాటును , సేవలను అందివ్వడం విశేషం!. ఆనంద్ ఆశ్రయ్ చారిటబుల్ ట్రస్టు గొర్రెలకుంట(వరంగల్)కదలలేని వృద్ధులకోసం 15పడకలతో కూడిన వార్డును నిర్మించారు. కమలాపూర మండలంలోని గ్రామాల్లో అంతిమయాత్రలకోసం స్వర్గరథంను వాహనాన్ని అందించారు. ది కమలాపూర్ ఎడ్యుకేషనల్ట్రస్టు. సేవాకార్యక్రమాలే కాక మంచి కవిగా సా హితీలోకంలో తనదైన ముద్ర వేస్తూ సాగుతున్నారు ఈటెల సమ్మన్న. విద్యావేత్త, సామాజిక కార్యకర్తగా జీవిత మార్గాన్ని ఎంచుకుని అందరికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు ఈటెల సమ్మన్న.తెలుగు సాహిత్యకళాపీఠం, భువన సాహిత్యవిజ్ఞానవేదికతో సమ్మన్న అనుసంధానంగా ఉన్నారు.అక్షర హారతి, సిరిమువ్వలు,కొన్ని కన్నీటి చుక్కలు, నాన్నా నీకు నూరేళ్ళు,చింతన , సత్యదర్శనం –డా.ఈటె ల సమ్మన్న కవితాసంకలనాలు. అక్షరహారతి ఇంగ్లీషులోకి, సిరిమువ్వలు కన్నడంలోకి అనువాదం అయ్యాయి. కవిత్వం,సేవా డా.ఈటెల సమ్మన్న రెండు కళ్ళు!

## పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉక్కుల అశోక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ; ఆర్ ఎం పి , పి ఎం పి , గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని 19 వ తారికు తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను బాగ్ లింగం పల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ కమ్యూనిటీ ఆర్ ఎం పి , పి ఎం పి వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఉక్కుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ ఎం పి , పి ఎం పి , గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు , తనిఖీలను వెంటనె ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు . గతంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులకు పారామెడిక్ కోర్స్ పెట్టి దాదావు వెయ్యి గంటలు ట్రైనింగ్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం తీరా సర్టిఫికెట్ ఇచ్చే సమయానికి లోకం విడిచి వెళ్లి పోయారు . ఆయన కాలం చేసిన తరువాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సమస్యలను పట్టించుకోలేదు ఆ సర్టిఫికెట్ గురించి ఊసే లేదు మళ్ళీ గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు ఇచ్చి ప్రభుత్వ అనుమతులుతో నియమ నిబంధనలతో ప్రజలకు సేవలు చేసుకొనే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు . గ్రామీణ వైద్యుల మీద చేసిన తనిఖీలు , దాడులకు నిరసనగా 19 వ తారికు ఎల్ బి నగర్ శ్రీకాంతా చారి విగ్రహం దగ్గర నుంచి కోటి లోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం వరకు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామీణ వైద్య సోదరులకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్యూనిటీ ఆర్ ఎం పి , పి ఎం పి వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు సదానందం , నవీన్ కుమార్ ,గఫర్, ఇబ్రహీం , శ్రీనివాస్ , రహీమ్, అనూరాధ, మహేందర్, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ముఖ్యం : రావుల శేషగిరి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చదువు అంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడమే కాదు... విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ఆడటం ద్వారా స్ఫూర్తి, సహనం, చురుకుదనం, ఏకాగ్రత, పోరాట పటిమ, క్రమశిక్షణ, కొత్తగా ఆలోచించడం వంటి లక్షణాలు పెంపొందిస్తాయని రావుల శేషగిరి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఎంపీ ఈటల రాజేంద్ర, బీజేపీ నాయకులు జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి రాయపూర్ స్కేటింగ్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన వేదాంత్, కాంస్య పతకం సాధించిన ప్రియా, శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ కోచ్ శ్రీరామ్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. జాతీయ స్థాయిలో పాల్గొన్న పిల్లలందరికి సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు బీజేపీ 125 డివిజన్ అధ్యక్షుడు సాయి, రచ్చ చక్రధర్, రవికాంత్, బాబు చౌదరి, సుజాత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా

## వైభవంగా శ్రీ భూనీళ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవములు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి స్వామి వారి కళ్యాణం మరియు పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహిందర్, మరియు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు అల్లపూర్ డివిజన్ బీజేపీ నాయకులు తదితరులు ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ లో జరిగిన శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుష్కర (12వ) బ్రహ్మోత్సవాళ్లకు ఆలయ కమిటీ అధ్యక్షుడు పులి గోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి



## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వీరాంజనేయ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలోని పలు సమస్యలను వివరించారు. స్పందించిన కార్పోరేటర్ త్వరలోనే కాలనీలో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను అతి త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సభ్యులు కార్పోరేటర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, జనరల్ సెక్రటరీ రహీం, కాలనీ కార్యవర్గ సభ్యులతో పాటు బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుంది

- తక్షణమే కులగణన సర్వే చేయాలి
- సమగ్రకుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గత అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్టరేషన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి నేటికి ఆరు నెలలు గడిచి పోయినా కూడా సమగ్ర కుల గణన పై కాలయాపన చేస్తుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కుల గణనపై చిత్త శుద్ధి లేనట్లుగా అనిపిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కుల గణనపై చిత్త శుద్ధి ఉంటే కుల గణన చేసేవాడన్నారు. సమగ్ర కుల గణన చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని ఈ సందర్భంగా డాక్టర్ అజయ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సమగ్ర కుల గణన చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన మండి పడ్డారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశాడన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కుల గణన చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం ఓటు హక్కు ఉన్న వారినే పరిగణలోకి తీసుకుంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. మరో ప్రక్క అగ్ర వర్ణాలకు చెందిన పలు దిన పత్రికలు సమగ్ర కుల గణన పై తప్పుడు కథనాలు పరచురిస్తు కుట్రలు చేస్తున్నాయని అజయ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బిసిలపై ప్రేమ లేదని, ఉంటే సమగ్ర కుల గణన చేసేవారిని ఆయన పేర్కొన్నారు. కుల గణన విషయంలో సమయం లేదంటు సాకులు చూపుతున్నట్లు కనిపిస్తుందని, గతంలో బీహార్ రాష్ట్రంలో కేవలం 60 రోజుల్లో కుల గణన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సమగ్ర కుల గణన చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ముద్దగౌని లక్ష్మీప్రసన్నకు చేపూరి శంకర్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సేవకులు, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ చైర్మన్ చేపూరి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్‌లోని ముద్దగౌని నివాసంలో కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేపూరి శంకరయ్య పాల్గొని లక్ష్మీప్రసన్నకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రజా ప్రతినిధిగా కాలనీల అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన లక్ష్మీప్రసన్న రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ దిశగా భగవంతుడు వారికి శక్తినివ్వాలని ఈ సందర్భంగా శంకర్ కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యం. సరస్వతి, హెచ్. స్వప్న, పద్మనాయి తదితరులు ఉన్నారు.

## శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కూన శ్రీశైలం గౌడ్



గాజులరమారం మేజర్ న్యూస్ : శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కుత్బుల్లాపూర్ ప్రజల ఇలవేల్పు అయిన చిత్తారమ్మ తల్లి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఆదివారం గాజులరామారం లోని శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షెడ్ ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించి, నూతన షెడ్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, బాలరాజు, ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, పెంటారెడ్డి, ఆర్. నర్సింహా, జి. నర్సింహా, లక్ష్మణ్, ఆర్. సత్తయ్య, శ్రీరాములు, క్రిష్ణా రెడ్డి, శంకర్ రెడ్డి, ఆర్. యాదగిరి, ప్రభు గౌడ్, శ్రీరాములు, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు విలేజ్ కర్రీ పాయింట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



ఆల్వాలమేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారంలో బొమ్మరిల్లు విల్లెజ్ కర్రీ పాయింట్ ను స్థానిక కార్పొరేటర్ చింతల విజయ్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నిర్వాహకులతో కలసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయ్ సురేష్ అన్ని రకముల మాంసాహారా, శాఖా హార ఆహార పదార్తాలను సుచి శుభ్రతతో కూరలనుఅందుబాటులో ఉంచుడం జరుగుతుం దని నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు కార్పొరేటర్ మాట్లాడుతూ వినియోగదారులకు వారి అభిరుచికి అనుగుణంగా ఆహార పదార్థలను వండట మే కాక, సరఫరాలో లోపాలు లేకుండా నాన్యత తో కూడిన పదార్థలను వినియో గ దారులకు అందించి వారి మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, నార్ల సురేష్, అరుణ్ రమేష్, రాజా తడుతరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నారాయణ సేవా సంస్థాన్ సేవలు అభినందనీయం

### బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణలో నారాయణ సేవా సంస్థాన్ దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఉచిత కృత్రిమ అవయవాల ద్వారా దివ్యాంగులు మెరుగైన జీవితాన్ని పొంది, గొప్ప మనోధైర్యంతో కుటుంబంతో కలిసి సంతోషంగా జీవిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్ లో ఉచిత నారాయణ లింబ్ మరియు కాలిపర్స్ ఫిట్మెంట్ క్యాంవును నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థాన్ అధ్యక్షులు ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షత వహించి అతిధులను ఆహ్వానించారు. ఎంపీ విశ్వేశ్వర రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, గోషామహల్ బిజెపి కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి మాధవి లత లతో కలిసి ఆయన సంస్థాన్ అందించిన 800 కృత్రిమ అవయవాలను 600 మంది దివ్యాంగులకు అందజేశారు. సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ ,సీవింగ్, క్రాఫ్ట్ లలో శిక్షణ పూర్తి చేసుకున్న 85 మంది దివ్యాంగులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... సాయం పొందిన అర్హులు సంస్థాన్ పట్ల కృతజ్ఞతా భావంతో ఇక్కడ నుంచి వెళ్లడం మాకు సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 39 ఏండ్లుగా సమాజ హితం కోరి దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న నారాయణ సేవా సంస్థ ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని కొనియాడారు. క్యాంప్ కోఆర్డినేటర్ గా ఎచల్ సింఘ్ బాటి, రోహిత్ తివారి వ్యవహరించారు. ప్రోగ్రాం నిర్వాహకులుగా ఐశ్వర్య త్రివేది అన్ని ఏర్పాట్లను సమకూర్చారు. రెండో క్యాంవును నగరంలో ఫిబ్రవరి 4న నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ప్రశాంత్ అగర్వాల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అతిథులు గౌరీ శంకర్, కమల్నారాయణ రాటి, సంస్థాన్ డైరెక్టర్లు వందన అగర్వాల్, పాలక్ అగర్వాల్ ఆల్కా చౌదరి, ఉత్తమ్, రితీష్ జాగిర్దార్, తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు చేయకుండా, వాహనాన్ని సీజ్ చేయకుండా నిర్లక్ష్యం : వి.హెచ్.పి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న చాదర్ ఘాట్ గోవుల తరలింపు కేసు దారిమల్లుతోందని.. ప్రాణాలకు తెగించి గోవులను పట్టుకుంటే వాటి జాడ లేకపోవడం దారుణమని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సంఘటన జరిగి దాదావు 30 గంటలు గడుస్తున్నా ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం దారుణమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టుకున్న ఎద్దుల జాడ లేకపోవడం, అదేవిధంగా తరలిస్తున్న రెండు వాహనాలను ఇప్పటికి గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రాణాలకు తెగించి వాహనాలను అడ్డుకున్న యువతులను తీవ్రస్థాయిలో దుర్భాషలాడుతూ.. చంపేస్తామంటూ ద్వి చక్ర వాహనాలను పైకి ఎక్కించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై ఇప్పటికి కేసు నమోదు చేయకపోవడం తగదన్నారు. గుండుసూది పడిపోయినా పట్టుకొని తీసుకువచ్చే అధునాతనమైన టెక్నాలజీతో నగరం అంతా సీసీ కెమెరాలు అమర్చామని చెప్పుకుంటున్న మనం.. వాహనాలు ఎటు వెళ్లాయో.. అందులో తరలిస్తున్న ఎద్దులు ఎటు వెళ్లాయో తెలియకపోవడం శోచనీయమని ఎద్దేవా చేశారు. అక్రమంగా తరలిస్తున్న ఎద్దులు, వాటిని తీసుకువచ్చిన డ్రైవర్లు, వాహనాలను వెంబడే సీజ్ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే భారీ ఎత్తున ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. చదార్ ఘాట్ పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది ఇద్దరు వ్యక్తులు సాక్షాలను తార్మారు చేసిన ప్రయత్నించారని ఆరోపించారు. వాహనాన్ని ఆపిన యువతుల సెల్ ఫోన్ లాక్కొని, వాటిలోని వీడియోలను డిలీట్ చేశారని ఆరోపించారు. సాక్షాలను తారుమారు చేయడం దేనికి సంకేతం అని వారు నిలదీశారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలనీ, నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో పేద విధ్యార్థులకు మున్నూరు కావు సంఘం ఆధ్వర్యంలో బుక్స్ పంపిణి చెయ్యడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం లో నర్నిలా యశోదమ్మా జ్ఞాపకార్థం ఆల్వాల్ మున్నూరు కావు సంఘం కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్నూరు కావు కులానికి సంబంధిం చిన చెరకు రికిత కు బి. టెక్ చదవాలన్న సంకల్పం కలగానే మిగిలిపోతుందన్న సమయంలో 4 సంవత్సరాలు బి. టెక్., చదువుకోవడానికి అయ్యే ఖర్చు 2 లక్షల 64 వేలు కీ. శే. ఇప్ప విఠల్ జ్ఞాపకార్థం కూతురు పుష్పనా చేతుల మీదుగా అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కావు సంఘం అధ్యక్షులు సూర్ నీల నర్సింగ రావు, బండారు సత్యనారాయణ, మీద వెంకటేష్, సురేష్, శ్రీ శైలం, జ్ఞానేశ్వర్, రామ్మూర్తి, విక్రమ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ కాలనీలోని వారి నివాసం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్నకు పుష్పగుచ్చాలు అందజేసిన అభిమానులు, కార్యకర్తలు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్పోరేటర్ గా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి కాలనీల సమస్యలను పరిష్కరించి కాలనీల వాసుల మన్ననలు పొందిన లక్ష్మీప్రసన్న రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు మరిన్న సేవలు అందించాలని ఈ సందర్భంగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. వుభాకాంక్షలు తెలిపిన వారిలో కె.వి.ఎన్ రెడ్డి, వెంకటక్రిష్ణ, సుధీర్, ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, యువజన నాయకులు ముద్దగౌని రంజిత్‌గౌడ్, ముద్దగౌని మనీష్‌గౌడ్, పాశం శ్రీకాంత్, చిలుమర్తి శేఖర్, సందీప్‌రెడ్డి, శంకర్‌గౌడ్, బ్రహ్మయ్య, బాలు నాయక్, పాండునాయక్, సాయిసేన, శేఖర్, వినయ్, వెంకట్, గణపతి, కళ్యాణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సరస్వతి, పద్మనాయీ, అమృత, స్వప్న, అంజమ్మ, మాధవి తదితరులు ఉన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా జంతువులను తరలించే వాహనాలను తనిఖీ చేసిన ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆదివారం అత్తాపూర్ రింగ్‌రోడ్డు చౌరస్తావద్ద ఎస్.ఐ. ప్రీతిరెడ్డితోకల్సి జంతువులను తరలించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనాల్లో జంతువులను తరలిస్తున్న వాటిని రోడ్డు ప్రక్కనే ఆపి వేసి,వారివద్ద జంతువుల తరలింపుకు సంబంధించి,సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారి ధృవీకరించి జారీ చేసిన ధృవీకరణ పత్రాలను చూయించిన తర్వాతనే, జంతువులను తరలించే వాహనాలను వదిలిపెట్టారు. ఈ తనిఖీల్లో జంతువులను తరలించే వారు తాము బహదూర్‌పురాలోని రాంనాస్ కమేళావద్ద వీటిని కొనుగోలు చేశామని, అక్కడ తమకు రసీదు ఇచ్చారని ఏ.సి.పి.కి విన్నవించారు. అందుకు ఆయన ఈ రసీదు ఏమాత్రం చెల్లదంటూ,వెంటనే సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారినుంచి తగిన ధృవీకరణ పత్రాన్ని తీసుకువస్తేనే జంతువులను ఇక్కడినుంచి తరలించేందుకు తగిన అనుమతి ఇస్తామని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. చివరికి జంతువులను తరలించేవారు గత్యంతరంలేక తమ వాహనాన్ని వెనుకకు తీసుకెళ్ళి,లంగర్‌హౌజ్ పోలీసులతో వారు పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయాన్ని వెనుకకు వెళ్ళిపోవడం కనిపించింది. సోమవారం జరిగే బక్రీద్ పండుగను స్థానిక ప్రజలందరు శాంతియుతంగా,ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రధాన రోడ్లమీద ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా నమాజ్ చేసి,అందరికి ఆదర్శంగా నిలివాలన్నారు. గోల్కొండ డివిజన్‌లోని గోల్కొండ,లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలకు ఏలాంటి వాఘాతం కలుగకుండా అన్ని ప్రాంతాల్లో తమ పోలీసులు విధులు నిర్వహించి,శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. గోల్కొండ పరిసరాలు నాటినుంచి నేటివరకు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని,బక్రీద్ పండుగ తర్వాత జూలై నెల 7వ తేదినుంచి గోల్కొండ కోటలోని బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, ఈ పండుగనుకూడ ప్రశాంత వాతావరణంలో జరుపుకుని,మతసామరస్యాన్ని చాటిచెప్పాలన్నారు.

# తాగిన మైకంలో ఎస్‌ఎఫ్‌ఏ తల పగలగొట్టిన కామాటి వర్కర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : డ్యూటీకి రాకపోయినా హాజరు వేయాలంటూ.. తాగిన మైకంలో పారిశుద్ధ్య కామాటీ, ఎస్ఎఫ్ఏ తల పగలగొట్టిన సంఘటన హిమాయత్ నగర్ లో ఆదివారం జరిగింది. తోటి ఎస్ఎఫ్ఏలు తెలిపిన వివరాల ప్రకారం... స్ట్రీట్ నెంబర్ 9 లో మధ్యాహ్నం 12 : 10 గంటల ప్రాంతంలో, ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్( 52) తన గ్రూపుకు చెందిన కామాటి వర్కర్ల హాజరు తీసుకుంటున్నాడు. ఈ సమయంలో వారి గ్రూపుకి చెందిన జె శివ ప్రసాద్ తాగి వచ్చి తనకు కూడా హాజరువేయాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా ఎలక్షన్స్ సమయంలో బిఎల్ఓ గా చేసిన డబ్బులు సైతం తనకు రాలేదని వాదించ సాగాడు. తోటి పనివారు గొడవ వద్దంటూ వారించిన పట్టించుకోకుండా ఎస్ ఎఫ్ ఏ ద్విచక్ర వాహనానికి ఉన్న కీ నీ లాక్కొని, ఆ కీ కు ఉన్న చైన్ తో ఎస్ ఎఫ్ ఏ తల వెనుక భాగంలో బలంగా మోదాడు. దీంతో తల పగిలి తీవ్ర రక్తస్రవం జరగగా తోటి పనివారు ఎస్ఎఫ్ఏకు ప్రధమ చికిత్స అందించారు. అనంతరం నారాయణగూడ స్టేషన్ కు వెళ్లి జరిగిన ప్రమాదంపై ఫిర్యాదు చేశారు. జిహెచ్ఎంసి అధికారుల సూచన మేరకు ఘటనపై ఎంక్వాయిరీ చేసి, కామాటి పై కేసు నమోదు చేస్తామని పోలీసు అధికారులు తెలిపినట్లు తోటి ఎస్ ఎఫ్ ఏ లు తెలిపారు. ఈ ఘటనకు కారణమైన శివప్రసాద్ గత రెండు ఏండ్లుగా వృాఎద్ధురాలైన తన తల్లి లక్ష్మీబాయికి ( 62)బదులు తను కామాటీగా పనిచేస్తున్నాడని తోటి వారు తెలిపారు.

# బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ ప్రేరేపిత కుల సంఘాలకు బుద్ధి చెబుతాం

## ★ కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌంటి విక్రం యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల కుల గణన, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల పెంపుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అనే విషయాన్ని బీఆర్ఎస్ ప్రేరేపిత బీసీ సంఘాల నాయకులు గుర్తించాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌంటి విక్రమ్ యాదవ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణనకు జీవో నెంబర్ 26 విడుదల చేసి రూ. 150 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని బీసీ నాయకులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల రిజర్వేషన్లను 33 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిన పార్టీలను వదిలి 42 శాతానికి పెంచేందుకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీసీ జన సమితి నేత రాజారామ్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ బీసీల రిజర్వేషన్లను తగ్గించినప్పుడు వారి అధినేతను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే 50% రిజర్వేషన్లపై ఉన్న సీలింగ్ సైతం ఎత్తివేస్తానన్న రాహుల్ గాంధీ హామీని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలకు ద్రోహం చేసిన బీ ఆర్ఎస్ పార్టీ నేతల మోచేతి నీళ్లు తాగుతున్న ఈ బీసీ ద్రోహులు, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనుక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతానికి బీసీల రిజర్వేషన్లు పెంపు తర్వాతనే ఎన్నికలకు వెళ్తుందని తెలిపారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ పార్టీని విమర్శించటం మాని గత 10 ఏండ్లుగా బీసీలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ పార్టీతో అంత కాగడాన్ని బీసీ నాయకులు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్న బీసీ నాయకులు బీసీల రిజర్వేషన్లకు గండి కొట్టిన బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ముందు టెంట్లు వేసి దీక్ష చేయాలని తెలిపారు. బీసీ కులగణను, స్థానిక సంస్థల రిజర్వేషన్ల పెంపు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని విక్రమ్ యాదవ్ స్పష్టం చేశారు. కనుక బీఆర్ఎస్ ప్రేరేపిత బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

## మసీదులకు గార్బేజ్ కవర్ల పంపిణీ

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినాన్ని వురస్కరించుకొని ముస్లిం సోదరులకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పలువురు ముస్లిం పెద్దలు, నాయకులతో కలిసి కార్పొరేటర్ డివిజన్లోని పలు మసీదులకు డిస్పోజబుల్ గార్బేజ్ కవర్స్ ను అందజేశారు. కింగ్ కోటి లోని చోటి మసీద్, బగీఖానా లోని మజీద్ ఏ నూర్ మొహమ్మద్, కింగ్ కోటి మార్కెట్ పరిధిలోని బడి మజీద్, ఉస్మానియా మజీద్ లలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరువుకోవాలని అన్నారు. పండుగతో పాటు పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా పవిత్ర బక్రీద్ పండుగలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్, మన్సూర్ బిన్, పూర్ణ చందర్ ,బాలకిషన్ ,నదీమ్, సోహెల్, జాబ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రం కెఫెను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ సింహపురి కాలనీలో సుమంత్, అఖిల్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చిత్రం కేఫే ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కాలాలకతీతంగా ఎటువంటి వాతావరణం లోనైనా నడిచే ఏకైక వ్యాపారం కెఫే అని, నూతన రుచులను వినియోగదారులకు అందించినప్పుడు వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్యస కిచెన్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మోర్ సూపర్ మార్కెట్ ఆపోజిట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మాన్యస్ కిచెన్ ను ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, ఆవుల జగన్ యాదవ్, నాయకులు, సాంబశివరెడ్డి , సాయి ముదిరాజ్, 125డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, యజమానులు సునీల్ వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏన్నికైన ఎస్.ముజీబ్‌హుస్సేనీ సత్కరించిన జిల్లా కార్యవర్గం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఏకగ్రీవంగా ఏన్నికైన సందర్భంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్,జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్,కోశాధికారి ప్రేమ్,జయంతి రెడ్డి, రవి, ముజాహిద్,కె. శ్రీనివాస్, వైదిక్,బి. శంకర్,ప్రభాకర్ తదితరులుకల్సి ముజీబ్‌హుస్సేనీకి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి,తలకు పగిడి ధరింపచేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# కూర రాజన్నను విప్లవ చరిత్ర క్షమించదు

– సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్. – కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల లాంటి ఎందరో నిరాయుదులైన విప్లవకారులపై కొనసాగించిన హత్యా రాజకీయాలు, బెదిరింపులు, బౌతిక దాడులు, రాజకీయ తప్పిదాలకు కారకుడైన జనశక్తి కూర రాజన్నను చరిత్ర క్షమించదని, విప్లవ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడా లోని ఎన్.ఎస్.ఎస్. భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మల్లెప్రబాకర్ మాట్లాడారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘనోద్యమం పెడదోవ పట్టి, బలహీన పడడానికి, వివిధ సంస్థల విచ్చిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న అని ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేత లేని సమసమాజ స్థాపన కొరకు వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ(ఎం.ఎల్) పార్టీగా నిర్మితం అవుతున్న క్రమంలో ఆతను అనుసరించ విప్లవ వ్యతిరేక అన్యవర్గదోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపర్చాయని అన్నారు. నేటికీ ప్రతిఘటన పోరాటం అనేక నిర్భందాలను, ఆటుపోటులను ఎదుర్కొంటున్నదని గుర్తు చేశారు. తనను ప్రశ్నించి, వ్యతిరేకించేవాళ్ళను సాయుధ ముఠా హత్యా రాజకీయాలకు, దాడులకు గురిచేసేవారని వెల్లడించారు. పార్టీలో ముందుకు వచ్చిన ప్రజస్వామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాజన్న, విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్ ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృఎతిని పెంచి, పోషించారని అన్నారు. ఇప్పటికైన ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వర్ధంతి సందర్భ ంగా ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కామ్రేడ్ సిపిరెడ్డి లాంటివారే తను చేసిన రాజకీయ, నిర్మాణ, వ్యక్తిగత తప్పిదాలపై బహిరంగంగా ఆత్మవిమర్శ చేసుకొంటూ విమోచన పత్రికలో ప్రచురించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. అలాంటి సిపిరెడ్డికి నిజమైన వారసుడిగా నిలబడి, విప్లవ అభిమానులకు, ప్రజానీకంకు క్షమాపణలు చెప్పి, విప్లవ నిబద్ధతను చాటుకోవాలని కోరారు. ఎం.వి.ప్రసాద్, వసంతక్కలతో పాటు ఇప్పటిదాకా బౌతిక దాడులల్లో మట్టుబెట్టిన వారందరికి విప్లవ జోహార్లు అర్పించాలని, లేనియెడల కూర రాజన్నను చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈనెల 18 నుండి 25 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ప్రసాదన్న, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఘనంగా నిర్వాహించాలని పిలువునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల దోపిడీపైనే మా పోరాటం

## ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షుడు క్రాంతి కుమార్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్య దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని.. విద్యాసంస్థలను రౌడీలు నడువుతున్నారని వారి దోపిడీపైనే మా పోరాటం ఉంటుందని ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షులు క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విద్యార్థుల సమస్యలు, ప్రజల గొంతుక అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కునాల్ యాదవ్, జాతీయ కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, తెలంగాణ సభ్యులు రోహిత్ బజాజ్, ప్రధాన కార్యదర్శి హర్ష లతో కలిసి ఆయన మాట్లాడారు.. లక్షల ఫీజులు చెల్లించిన విద్యాసంస్థల్లో వసతులు కరువవుతున్నాయని అన్నారు. ఆడపిల్లలు వాష్రూమ్స్ లేక అవస్థలు పడుతున్న విద్యాశాఖ కండ్లు మూసుకోవడం సిగ్గుచేటు అన్నారు. నారాయణ, చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలు వింత రోగాలు, ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అవినీతిమయమైన వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు తమతో కలిసి రావాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి 8 డిమాండ్లతో కూడిన పత్రాన్ని విడుదల చేశారు. ప్రతి ఆదివారం అన్ని విద్యాసంస్థలు బందు ఉండాలని, ఆడపిల్లలకు వాష్రూమ్స్ శానిటరీ నాప్కిన్స్ ఏర్పాటు, ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు మాత్రమే విద్యాసంస్థ పని చేయాలి, విద్యార్థులను శిక్షించిన యాజమాన్యంపై 48 గంటల్లో చర్యలు తీసుకోవాలి, ప్రతి కాలేజీలో ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి, ప్రతి కాలేజ్ బయట నోటీస్ బోర్డ్ దానిపై విద్యార్థుల సంఖ్య, అధ్యాపకుల పేర్లు ఉండాలి, టీచర్లకు విద్యాబోధన తప్ప ఇతర పనులు చెప్పకూడదు, హాలిడేస్ అందరికీ ఉండాలని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ డిమాండ్లను తెలియపరచనున్నామని క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.

# పార్టీని అంటిపెట్టుకున్న వారికి నామినేట్ పోస్టులు దక్కాలి– రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నిజాయితీ కలిగిన పార్టీ కార్యకర్తలు ఎవరు? అంటే కాంగ్రెస్ పార్టీ వారే అని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ ను కలిసి కాంగ్రెసు పార్టీని వీడకుండా 40 సంవత్సరాలుగా కష్ట కాలంలో పార్టీకి అండదండగా పనిచేసిన వారిని గుర్తించాలని, వారికే నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీలు మారిన వారు పదవులు రాకపోతే వెళ్లిపోతారని వారు పార్టీలో పని చేయడానికి పనికిరారని అన్నారు.వారు పదవులు కాపాడుకోవడానికి పార్టీలో పదవి కోసం వస్తారు వెళ్ళిపోతారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని విడిపోరని గమనించి మాలాంటి వారు చాలామంది పార్టీని పట్టుకొని చాలా కాలం నుంచి పార్టీల కొనసాగుతున్నామన్నారు. అట్టివారిని గుర్తించి చైర్మన్ , డైరెక్టర్ పదవులు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న వారి గురించి ఆలోచించి పార్టీకి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు కనీసం10 ఇవ్వాలని కోరారు.

# 'నామస్మరణం–మోక్షదాయకం' గ్రంథావిష్కరణ నేడు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డాక్టర్ బి.రామాచార్యులు రచించిన 'నామస్మరణం –మోక్షదాయకం'గ్రంథావిష్కరణ సభ నేడు 17సోమవారం ఉదయం 10గం.లకు డా.కేవీరమణాచారి క్యాంపు ఆఫీసు,శాంతి నగర్లో నిర్వహించనున్నారు. డా.కేవీరమణాచారి, కసిరెడ్డి వెంకటరెడ్డి,డా.వెనిగళ్ళ రాంబాబు అతిథులుగా హాజరవుతు న్నారు. సాధనసాహితీస్రవంతి అధ్యక్షులు సాధననరసింహాచార్య,కార్యదర్శి శంభుని కుమార్ ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.సాధన సాహితీస్రవంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# డాక్టర్ రావుస్ ఈఎన్ టీ వైద్యశాలలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాలలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీ లోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఫాదర్స్ డే వేడుకలు జరిగాయి . వేడుకలకు ముఖ్య అతిథులుగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జి వి ఎస్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య రావు, డైరెక్టర్ శ్రీ రావు లు పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు గిఫ్ట్ లను ( స్కూల్ బ్యాగ్, కంపాక్స్ బాక్స్,లంచ్ బాక్స్, పెన్సిల్లు తో కూడిన కిట్) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చిన్నారులు మాటలు రాకపోవడానికి ప్రధానమైన కారణం... పుట్టుకతోనే చిన్నారుల చెవిలో లోపాలు ఉండడమేనని అన్నారు. చెవికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించి అనుభవజ్ఞులైన డాక్టర్లతో శస్త్ర చికిత్స చేయిస్తే...మాటలు రాని చిన్నారులు తిరిగి మామూలు మనుషుల్లా మాట్లాడగలుగుతారని తెలిపారు. ఆ పిల్లల మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. మాటలు రాని చిన్నారులలో లోపాలను సకాలంలో గుర్తించి... సరైన శస్త్ర చికిత్సలు చేయించాలని.... వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఎందరో చిన్నారులు మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ సేవ చేయాలన్న సంకల్పంతో రావు ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను అందిస్తున్నామనీ తెలిపారు.ఇప్పటివరకు వైద్యశాలలో 50 మందికి పైగా పేద చిన్నారులకు ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో... అనుభాగ్యులైన డాక్టర్ శ్రీ రావు పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి తిరిగి మాటలు వచ్చేలా చేయడం జరిగిందన్నారు... వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స సేవ లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు... భవిష్యత్తులో పేదలకు మరిన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కవి చంద్రుడు జస్టిస్ చంద్రకుమార్!



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ఃరిటైర్డ్ జస్టిస్ 'నీకు మాకు ఆదర్శం'కవిత్వాన్ని రాసారు. కవితాత్మకకు పంక్తులు ఉదాహరణ యోగ్యం గా ఉన్నాయి.సా మాజికస్పృహతో కూడిన కవిత్వాన్ని జస్టిస్ రాసారు.సత్యధర్మవిదిత కవిత్వం మార్గనిర్దేశం చేస్తున్నాయి.ఇది హృదయవాధ కవిత్వం.ధర్మానికి, న్యాయానికి దగ్గరగా ఉండే మేధావి చంద్రకుమార్. మచ్చలేని చంద్రుడు ఈ జస్టిస్ .గొప్పవ్యక్తిత్వం కురిసిన ఈ కవిత్వం గొప్పగా ఉంది.ఆధునిక సమాజానికి పట్టిన రుగ్మతలనునిర్మూలించేందుకు ఈ కవిత్వం ప్రేరణగా నిలుస్తుంది.92పేజీల్లో మొత్తం 42 కవితలు ఉన్నాయి ఈ పుస్తకంలో. కవిత్వంతో పాటు చిత్రాలు కూడా వేయించడం బావుంది.లౌక్యం తెలిసిన తెలివైన వాళ్ళపై కవి ఆగ్రహం వ్యక్తం చేసాడు సున్నితంగా(91).ముక్కోటి దేవతలు ఒక్కటై తళుక్కున మెరిసినట్లు పాపల చిరునవ్వును అభివర్ణించారు ఈ కవి(పే79).గాంధీమార్గం వదిలి బ్రాందీ మార్గం పడుతున్న సమాజంపై వ్యంగాస్త్రాలు సంధించారు కవి(పే59). ఆడంబరాలు వేషభాషలపై కవి తన తిరస్కారాన్ని ధ్వజమెత్తాడు(పే40).ఎన్నాళ్ళీఅవినీతి?అంటూ ప్రశ్నిస్తున్నాడు కవి సామాజిక బాద్యతతతో!(29).కవి సున్నితంగా, అధిక్షేపమార్గంలో రాసిన కవిత్వం ఆలోచింపచేసేదిగా, నేరుగా గుండెను తాకేలా ఉందనడంలో సందేహంలేదు!

# ప్రజాక్షేత్రంలో నాయకుడిగా కాదు ప్రజా సేవకుడిగా పని చేస్తా




### మాల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తనపై నమ్మకంతో తనను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా పని చేస్తానని మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. తనకున్న అనుభవంతో మాల్కాజ్‌గిరి సెగ్మెంట్‌ను తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై కొట్లాడడానికైనా సిద్ధమని ఎంపి పేర్కొన్నారు. మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యునిగా అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన శుభ సందర్భంగా హయత్‌నగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ హయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి డివిజన్‌లోని ఎస్.వి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపి ఈటెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ డివిజన్‌లో ఎలాంటి సమస్య ఉన్నా కూడా కార్పోరేటర్ ద్వారా తన కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి సహాయ సహకారంతో హయత్‌నగర్ డివిజన్‌ను మరింత శరవేగంగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని సభాముఖంగా వారు కాలనీ వాసులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి బిజెపి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, నాయకులు కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్, పారంద పారంద మహేష్, కోట రవీందర్, వెంకటేష్‌గౌడ్, సిరిపురం అప్పారావు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలు చేస్తే వారిమీద కఠిన చర్యలు తప్పవు

### జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమణలుచేస్తే,వారిమీద కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ భూకబ్జాదారులను హెచ్చరించారు. సర్వే నెం.179,సెవన్ టూంబ్స్ రోడ్,టోలిచౌకీ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి,ఆక్రమంగా ప్రహరీగోడను నిర్మించినట్లు తమ తనిఖీల్లో రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే,అట్టి కంపౌండ్ వాల్‌ను శుక్రవారం రాత్రి ప్రొక్లెయిమ్స్‌తో కూల్చివేసి,ప్రభుత్వ కాంపౌండ్ గోడపై పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిలో ఉన్న కాంపౌండ్ వాల్‌ను ఆక్రమంగా కూల్చివేసిన వ్యక్తి వెంటనే ప్రభుత్వ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను సొంత డబ్బులతో నిర్మాణం చేపట్టవల్సిందిగా అదనపు కలెక్టర్ ఆక్రమణదారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు,స్థలాలను ఆక్రమణలుచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కారణమైన ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు తగిన లేఖను రాయడం జరిగిందన్నారు. షేక్‌పేట్ మండల తహసిల్దార్ అనితారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ల్యాండ్ పార్సిల్ 1120 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉందని,షేక్‌పేట్ గ్రామం,మండలానికి చెందిన టి.ఎస్. నెం. 15/2,బ్లాక్-ఎం,వార్డు -13,ప్రభుత్వ భూమిగా వర్గీకరించబడిందన్నారు. ఇది ఎస్.ఏ. కాలనీ ఏదురుగా టోలిచౌకిలోని సెవెన్ టూంబ్స్ రోడ్డులో ఉందని, ఈ పార్సిల్ ఏల్.బి.యాప్ రిజిస్ట్రేషన్ నెంబర్ ల్యాండ్ బ్యాంక్ పార్సిల్‌కింద జాబితాలో చేర్చబడిందన్నారు. ఇప్పటికే కొత్త టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణంకోసం ఈ స్థలం ప్రతిపాదించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్,సర్వేయర్ సాయికాంత్,రెవెనూ,పోలీస్ అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించండి : దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.అంబర్ చెరువు వాకర్స్ అసోసియేషన్ షూట్ టు ఫైన్ ప్రొడక్షన్ వారి అద్వర్యంలో అంబర్ చెరువు పరిసరాలను సుందరికారణ పరచడంలో భాగంగా డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ రామాలయం వెనుక చెరువు కట్టమీద చెత్తను శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అసోసియేషన్ సభ్యులతో కలసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా షూట్ టు ఫైన్ ప్రొడక్షన్ వారు ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ సహకారంతో 'మనం మారిపోదాం' అనే ఎకో ఫ్రెండ్లీ సాంగ్ ను చిత్రీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. అంబర్ చెరువు పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి పచ్చని వనంలా చెరువును సుందరికరించడానికి స్వచ్చందంగా విచ్చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు, ప్రొడక్షన్ వారికి శివమ్మ కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటు, చెట్లునాటి పచ్చదనం పెంపొందెలా ప్రజల్లో చైతన్యం కల్పించడానికి సాంగ్ చిత్రీకరిస్తున్న బృఎందాన్ని అభినందించారు. మన భావితరాల బాగుండాలంటే ప్రకృఎతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాయితి నరసింహు లు, సిద్దయ్య, జక్కుల నరసింహ, గిరి, గోపి, మాస్టర్ వన్నెస్, సతీష్, రామచందర్, నవీన్, మాధవ్, వాసు, జి.కృఎష్ణ, సాంబశివరావు, అశోక్, శ్రీదేవి, విజయ్, ధర్మారెడ్డి, వేణుగోపాల్, సుబ్బా రావు, గోపాలకృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్ ఆషా హాస్పిటల్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ క్యాంప్

### ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పోలీస్ కంట్రోల్ రూమ్ హాకా భవన్‌లోగల భరోసా కేంద్రంలో శనివారం ప్రముఖ ఆసుపత్రి అయిన ఆకర్ ఆషా హాస్పిటల్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ క్యాంపును నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్యాంపులో ట్రీటింగ్ కాంప్లెక్స్ బర్త్ డిఫెక్ట్స్,డెబిలిటేటింగ్ బర్న్స్,ట్రౌమాటిక్ ఇంజురీస్ లేటెస్ట్ అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ ప్లాస్టిక్ సర్జరీకోసం స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు నిర్వహణకు షీ టీమ్స్, అండ్ భరోసా కేంద్రంవారు డిజెబుల్ పేషంట్‌లకు తగిన అవగాహన,ప్రచారం నిర్వహించడంలో ఎంతో సహకరించారు. ఈ క్యాంపుకు 150 మంది రోగులకు ఆసుపత్రి వైద్య సిబ్బంది ప్రత్యేకంగా స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఎస్. డి.డి. డి.సి.పి. ఎన్. శ్వేత,ఉమెన్ సేఫ్టీ అండ్ సైబర్ క్రైమ్స్ డి.సి.పి. డి. కవిత, డా. భర్‌టెండు స్వేన్,డా. శాలినీ సంప్రీతి, డా. తేజస్వీ దాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### బ్యాంకులు విద్యా రుణ శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు

# తక్షణమే రుణాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బ్యాంకులు ప్రత్యేకంగా విద్యా రుణ శిబిరాలు నిర్వహించి,నిరుపేదలకు వెంటనే రుణాలు అందించేందుకు తగిన చొరవ తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన డి.సి.సి./డి.ఎల్.ఆర్.సి. సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా బ్యాంకుల వారిగా రుణ లక్ష్యాలను,సాధింపులను సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యా రుణాలు రూ.1203.84 కోట్లు లక్ష్యంకాగా,131.95కోట్లకు 10.96శాతం మాత్రమే అందించడంపట్ల ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బ్యాంకులు తక్షణమే విద్యా రుణ శిబిరాలను నిర్వహించి, నిరుపేదలకు వెంటనే విద్య రుణాలను అందించాలని ఆదేశించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.55908.22 కోట్లు కాగా, రూ.37,185.65కోట్లు సాధించడం జరిగిందని, బ్యాంకులు నెలవారిగా తమ లక్ష్యాలను నిర్దేశించుకుని రుణాలను అందించాలని ఆయన సూచించారు. స్వానిధి ద్వారా ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ వర్గాలకు సకాలంలో రుణాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. ఏ.జి.ఎం. ఆర్. గోమతి,నాబార్డ్ డి.డి.ఎం. హర్ష రఘురాం,ఎల్డీ.ఎం.జి.ఎం. సుబ్రమణ్యం,ఎస్సీ,ఎస్టీ,బి.సి., మైనార్టీ శాఖల జిల్లా అధికారులు,జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.